'నమస్తే' కథనానికి స్పందన

## దొంగతుర్తిలో వైద్య శిబిరం

ధర్మారం,ఆగస్టు27: వణికిస్తున్న విష జ్వరాలు శీర్షికన ఈనెల 24న 'నమస్తే తెలంగాణ' లో ప్రచురితమైన కతనానికి వైద్యాధికారులు స్పందించారు. దొంగతుర్తి లో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్న సందర్శించాఉ. డాక్టర్ గౌతం, ఎంఎల్ హెచ్‌పీ శ్రీలేఖ వైద్య సేవలు అందించారు. శిబిరంలో 68 మందికి ఆరోగ్య పరీక్షలు చేశారు.8 మంది జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. అనంతరం డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించారు. అనంతరం నంది మేడారం పీహెచ్‌సీని సందర్శించి మండలంలో జ్వరాల పరిస్థితి గురించి డాక్టర్ సుస్మితను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో పీహెచ్ఎన్ విజయ లలిత, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ అంజయ్య, హెల్త్ అసిస్టెంట్ అట్ల దామోదర్ రెడ్డి, ఏఎన్ఎం రాజేశ్వరి,మణెమ్మ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

ధర్మారం,ఆగస్టు28: నిత్య జీవితంలో బాలికలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సాధికారిత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ పిలుపునిచ్చారు. జిల్లా మహిళ సాధికారిత ఆధ్వర్యంలో మల్లాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై జెండర్ స్పెషలిస్ట్ జే సుచరిత,సీహెచ్ స్వప్న వివరించారు. అనంతరం ధర్మారంలో ప్రగతి మండల మహిళా సమాఖ్య భవనంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. సఖీ సేవలు,హెల్ప్‌లైన్,భ్రూణ హత్యలు, లింగ వివక్ష తదితర అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమాలలో మల్లాపూర్ గురుకుల ప్రిన్సిపాల్ దేవసేన, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సెర్ప్ సీసీలు సత్యనారాయణ, సంతోష్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల వితరణ

మంథని, ఆగస్టు27: మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల 1979 -80 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులకు ఆ పాఠశాలకు రూ. 40వేల విలువ చేసే సౌండ్ సిస్టం, 16 కుర్చీలు, ఆట వస్తువులను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. తాను కూడా ఈ పాఠశాలలో చదివి ఉపాధ్యాయురాలుగా స్థిరపడ్డానని, మా తోటి విద్యార్థులు కూడా వివిధ రంగాల్లో మంచి స్థానాల్లో ఉన్నారని తెలిపారు.

## ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 27: ఆర్టీసీ యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గోదావరిఖని ఆర్టీసీ డిపోలో కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఇక్కడ డిపో టీఎంయూ నాయకులు వంగర శ్రీనివాస్, ఈయూ నాయకులు కొమురయ్య, ఎన్ఎంయూ నాయకులు తిరుపతి ఉన్నారు.

## క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్

రామగిరి, ఆగస్టు 27: ఏపీఏలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు సెంటినరీకాలనీలో క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్ నిర్వహించారు. 28 మంది అధికారులు దరఖాస్తు చేసుకోగా, అందరూ హాజరయ్యారు. వీరిలో సీనియారిటీ ప్రకారం 19 మందికి క్వార్టర్లు ఎంపిక చేసుకున్నారు. త్వరలోనే కేటాయింపు పత్రాలను అందజేస్తామని ఇన్‌చార్జి ఎస్‌వోటు జీఎం రాధాకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో పర్సనల్ అధికారి సుదర్శనం, డీవైపీఎం గుర్రం శ్రీహరి, మహేందర్ పాల్గొన్నారు.

## లోకో రన్నింగ్ స్టాఫ్ సమావేశం

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 27: రామగుండం రైల్వేస్టేషన్‌లోని రామమందిరం కమిటీ హాల్‌లో మంగళవారం ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ రామగుండం బ్రాంచీ సమావేశం నిర్వహించారు. ఎస్‌సీఆర్ జోనల్ కోశాధికారి సుధీర్ కేసీ మాట్లాడారు. ప్రకృతికి విరుద్ధంగా పనిచేస్తున్న లోకో పైలట్లపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇక్కడ డివిజనల్ కోశాధికారి అనిష్ కుమార్, రామగుండం బ్రాంచీ కార్యదర్శి సీహెచ్ రవి, సచిన్, జగన్, కిరణ్, శ్రీనివాస్, లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు ఉన్నారు.

## యువతి వివాహానికి చేయూత

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 27: రాఘవాపూర్‌కు చెందిన ఉప్పు జయరాం కొంత కాలం క్రితం మృతి చెందాడు. జయరాం-ఉమ దంపతుల కుమార్తె సాహిత్య వివాహానికి ఏగోళపు కుమార్ గౌడ్ చారిటబుల్‌ట్రస్టు చేయూతనందించింది. పెళ్లి చీరతో పాటు బియ్యం నిత్యావసర సరుకులను మంగళవారం అందించారు. కార్యక్రమంలో తాడిచెట్టి సారయ్య, అంకాలశంకరయ్య, జనగామ సదయ్య, కుమార్, ఎంజాల రమేష్, కొడపత్రి సాయిరాం, ఎం వెంకటేష్, ఎండీ ఫారూక్, ఎ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో పోటీల్లో ప్రతిభ

సుల్తానాబాద్, ఆగస్టు 27 : పట్టణ కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభను చూపి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణప్రియ తెలిపారు. కరీంనగర్‌లో జరిగిన కరాటే చాంపియన్ షిప్‌లో జీ హర్షవర్ధన్, జీ రిషివర్ధన్ కటా, స్పారింగ్, విభాగాల్లో బంగారు పథకాలు సాధించారు. వీరిని మంగళవారం పాఠశాల ఆవరణలో డైరెక్టర్ మాటేటి సంజీవ్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందించారు.

# బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



జూలపల్లి : స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



కమాన్‌పూర్ : స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

- ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరుపై హర్షం

జూలపల్లి, ఆగస్టు 27 : ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నాయి. బెయిల్ మంజూరు చేయడంపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్త చేశారు. బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ ప్రాంతంలో స్వీట్లు పంచిపెట్టారు. రాజకీయంగా ఎదుర్కొలేక కవితపై కక్షగట్టి కేసులు పెట్టి, జైలులో వేశారనీ, చివరికి న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్, నాయకులు ఈర్ల మల్లేశం, తొగరు శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, తొంటి రాజేశం, అమరగాని శ్రీనివాస్‌గౌడ్, మద్దెల నరేశ్, తోట వెంకటయ్య, బొజ్జ మల్లయ్య పాల్గొన్నారు.

**కమాన్‌పూర్‌లో..**

కమాన్‌పూర్, ఆగస్టు 27 : ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం సంబురాలు చేసుకున్నారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి, జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ సర్పంచ్ నీలం సరిత, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు రెడ్డి రాయనర్సు, ఎలబోయిన రాంమూర్తి, ముకీద్, సాన సురేశ్ పాల్గొన్నారు.

## జెన్‌కో ద్వారానే ప్లాంటు నిర్మించాలి

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 27: రామగుండంలో ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటును జెన్‌కో ద్వారా చేపట్టాలని రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం టీజీపీఈఏ రామగుండం శాఖ ఎస్ఈ విజేందర్‌ను కోరింది. ఈ మేరకు మంగళవారం ప్లాంటు సెంట్రల్ కార్యాలయంలో ఎస్ఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రామగుండం బీ థర్మల్ కేంద్రం స్థానంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సూపర్ క్రిటికల్ టెక్నాలజీ 800మెగావాట్ల ప్లాంటును వంద శాతం తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలో నిర్మించాలని ఎస్ఈకి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఎలక్ట్రికల్ డీఈ డీ శంకరయ్య, ఓఅండ్ఎం డీఈ కే శ్రీనివాసరావు, సివిల్ ఈఈ సూర్యనారాయణరెడ్డి, టెక్నికల్ డీఈ బాలకృష్ణ, స్టోర్స్ డీఈ కే కృష్ణమూర్తి, ఏఈ రాజశేఖర్, ఏడీఈలు, ఏఈలు ఉన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి

కమాన్‌పూర్, ఆగస్టు 27 : ప్రభుత్వ భూములను పరిరక్షించాలని మంగళవారం కమాన్‌పూర్ తహసీల్దార్ ఆరిఫొద్దీన్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని అన్ని చెరువులు, కుంటలు, ఎస్సారెస్పీ పంట కాలువలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ, వాటిలో నిర్మించిన అక్రమ కట్టడాలపై తక్షణమే చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అన్నారు. హైడ్రా తరహాలో తక్షణమే చర్యలు చేపట్టి ప్రభుత్వ భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, ఆ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని నిరుపేదలకు కేటాయించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మీమల్లు, పొన్నం నవీన్‌కుమార్, ఎల్లబోయిన రాంమూర్తి, తోట రాజ్‌కుమార్, సాన సురేశ్ తదితరులున్నారు.

## ఎమ్మెల్సీకి బెయిల్ మంజూరు హర్షం

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై పెద్దపల్లి మాజీ ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. కవితపై పెట్టిన కేసుల్లో చివరికి న్యాయమే గెలుస్తుందన్నారు.

## డంప్ యార్డు సమస్యను పరిష్కరించాలి

కమాన్‌పూర్, ఆగస్టు 27 : మండల కేంద్రంలో డంప్ యార్డు లేకపోవడంతో చెత్త వేయడం పెద్ద సమస్యగా మారిందని, సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డి సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో లలిత, కమాన్‌పూర్ కార్యదర్శి తిరుపతితో సమావేశమై డంప్ యార్డు సమస్యపై చర్చించారు. అనంతరం మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.

## మద్యం ప్రియులకు అడ్డాగా పాఠశాల

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు27: పాఠశాలకు వరుసగా రెండు రోజులు సెలవు వచ్చిందంటే పాఠశాల ఆవరణలు మద్యం ప్రియులకు అడ్డాలుగా మారుతున్నాయి. వారం నుంచి ఇద్లాపూర్ ప్రభుత్వ పాఠశాల తాళం పగలగొట్టి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అందులో మద్యంతాగి, సిగరెట్ ముక్కలు ,ఖాళీ సారా ప్యాకెట్లు పడేయడంతో హెచ్ఎం కే. దాస్ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వారం తిరగక ముందే మళ్లీ ఇదే తంతు కొనసాగింది. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లోఫిర్యాదు చేసినట్లు హెచ్ఎం తెలిపారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఆకతాయిల ఆగడాలకు కళ్లెం వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జీతాలు ఇప్పించండి

కోల్‌సిటీ, ఆగస్టు 27: నాలుగు నెలలుగా జీతాలు ఇప్పించాలంటూ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట కాంట్రాక్ట్ కార్మికులు మంగళవారం బైఠాయించారు. రామ గుండం కార్పొరేషన్‌లోని ఎల్ఈడీ వీధి లైట్ల ఏర్పాటుకు కాంట్రాక్ట్ పొందిన హెచ్ఆర్ ఇన్‌ఫ్రా టెక్ కంపెనీ కాంట్రాక్టర్ కింద పని చేస్తున్న రాజు, శైనీష్, వెంకటేష్, గోవింద్ అనే కార్మికులకు కాంట్రాక్టర్ నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నగర పాలక సంస్థ కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకొని జీతాలు వచ్చేలా చూడాలని కోరారు.

## సింగరేణి సొమ్ము దుబారా

గోదావరిఖని, ఆగస్టు 27: కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచలేని కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సొమ్మును దుబారా చేస్తున్నదని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధానకార్యదర్శి తోకల రమేష్ ప్రకటనలో ఆరోపించారు. సింగరేణి సొమ్మును మెడికల్ కళాశాల, గెస్ట్‌హౌజ్, పోలీస్‌స్టేషన్, కమిషనరేట్, సీసీ కెమెరాల ఏర్పాటు, హైదరాబాద్‌లో హుస్సేన్ సాగర్ పూడిక తీయడానికి కూడా నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం కంపెనీ సొమ్మును దుబారా చేస్తుందన్నారు. సింగరేణి కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలు లేక దుర్బర జీవితాలు గుడుపుతన్న పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రుణమాఫీ చేయాలి

పెద్దపల్లి, ఆగస్టు27: ఎన్నిలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను షరతులు లేకుండా నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరుతూ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీకి మంగళవారం వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు కోడం స్వామి, రేణుకుంట్ల ప్రీతం, కల్లెపెల్లి నవీన్, గొడిసెల ప్రణీత్, పెరక అశోక్ పాల్గొన్నారు.

## పద్మశాలీ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం

కోల్‌సిటీ, ఆగస్టు 27: ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న పద్మశాలీ ఉద్యోగులను సన్మానించనున్నట్లు తెలంగాణ పద్మశాలీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక సారయ్య, పరికిపండ్ల కోటేశం తెలిపారు. జిల్లాలో ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న బొద్దుల గంగయ్య, అడిచెర్ల శ్రీనివాస్, దాసరి రాజ్‌కుమార్, గూడెల్లి మహేశ్వర్, ఆంజనేయులు, ఆడెపు శారద, కొలిపాక నగేష్, రాజహరి, గూడెల్లి కనకయ్య, శంకరయ్యతో పాటు పద్మశాలీలను సత్కరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎవరైనా ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన పద్మశాలీ ఉద్యోగులు ఉంటే ఈనెల 31లోగా 9014350145, 9948408904లో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 27: మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ద్వారా అందించనున్న ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి రవూఫ్‌ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికిగాను ప్రభుత్వం అందించే రాష్ట్రీయబాల పుర స్కార్ అవార్డుల కోసం ఈ నెల 31లోగా ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు. అర్హులు ఈనెల 31లోగా http://awards.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు సెల్ 90324 27241 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

# ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తి చేయాలి

పెద్దపల్లి, ఆగస్టు27: జిల్లాలో వచ్చే నెలాఖరు నాటికి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల మొదటి దశ ధ్రువీకరణ పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై మంగళవారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జేఅరుణ శ్రీతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూ క్రమబద్ధీకరణ 2020 కింద వచ్చిన దరఖాస్తులను టౌన్ ప్లానింగ్ , రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలించాలన్నారు.క్రమబద్ధీరణకు అర్హత గల దరఖాస్తులను ఎంపిక చేసి మొదటి దశ ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. భూ క్రమబద్ధీకరణకు సంబంధించిన పురోగతిపై రోజూ నివేదిక అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో డీపీవో ఆశాలత, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**సామర్థ్యాల పెంపునకు కార్యచరణ..**

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 27 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యాశాఖాధికారులకు సూచించారు. పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విధ్యాధికారుల వర్క్‌షాపులో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా రాయడం, చదవడం, లెక్కలు చేయడం లాంటి కనీస సామర్థ్యాలను, వారి తరగతికి అనుకూలంగా చేకూరాలని సూచించారు. ఈ నెల 30, 31న నిర్వహించే కాంప్లెక్స్ శిక్షణ సమావేశాల్లో ఉపాధ్యాయులకు విద్యా ప్రమాణాల పెంపుపై అవసరమైన శిక్షణ అందించాలన్నారు. డీఈవో డి. మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ఇండ్ల నుంచి చెత్త సేకరించాలి**

రామగిరి, ఆగస్టు 27: గ్రామాల్లో ఇండ్ల నుంచి నిత్యం చెత్త సేకరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. కల్వచర్లలో విస్తృతంగా పర్యటించారు. పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పంచాయతీ రోడ్డును పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో శైలజా రాణి, ఎంపీఓ రమేష్, అధికారులు ఉన్నారు.

మంథని రూరల్,ఆగస్టు27: గుంజపడుగులో కలెక్టర్ పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి జ్వర పీడితుల ఆరోగ్యంపై ఆరా తీశారు. పరిసరాల పరిశుభ్రత ద్వారా మాత్రమే వైరల్ జ్వరాలను అరికట్టవచ్చని సూచించారు. కార్యక్రమంలో డీపీవో ఆశా లత, డీఎల్‌పీవో సతీశ్, ఎంపీడీవో పూర్ణ చందర్ రావు పాల్గొన్నారు.

## దాడి కేసులో ముగ్గురికి జరిమానా

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 27: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధి ఖాజీపల్లిలో భూమి వివాదంలో దాడికి పాల్పడిన చింతల లింగయ్య, చింతల కొమురయ్య, చింతల సాయికి గోదావరిఖని సీనియర్ సివిల్, అసిస్టెంట్ సెషన్స్ జడ్జి బీ శ్రీనివాసులు రూ. 22వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించారు. 2019, అక్టోబర్ 30న అన్నదమ్ములకు చెందిన భూ వివాదంలో జరిగిన ఘర్షణలో చింతల శ్రీనివాస్‌పై ముగ్గురు కత్తెరతో దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అప్పటి ఎన్టీపీసీ ఎస్ఐ శంకరయ్య కేసునమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేశారు. ప్రస్తుత ఎస్ఐ కే సతీశ్ అడిషనల్ పీపీ ఆకుల రాములు ద్వారా సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టి నేరం రుజువు చేయగా న్యాయమూర్తి నిందితులైన చింతల లింగయ్య, చింతల సాయి, చింతల కొమురయ్యకు రూ. 10వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల జైలుశిక్ష విధిస్తామని న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. కేసులో సాక్షులను ప్రవేశపెట్టిన కోర్టు హెడ్‌కానిస్టేబుల్ ఓంకార్, కానిస్టేబుల్ బుర్ర శ్రీనివాస్, హోంగార్డు పూరెల్ల శ్రీనివాస్‌ను రామగుండం సీఐ, ప్రవీణ్‌కుమార్, ఎస్ సతీశ్ అభినందించారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

ఓదెల, ఆగస్టు 27: మడక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బీఆర్ఎస్‌వీ నాయకుడు రాజోజుల శివకుమార్ బ్యాగులను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో రాజయ్య, హెచ్ఎం అశోక్‌రెడ్డి, నాయకులు నోముల ఇంద్రారెడ్డి, గొర్ల కుమార్, ప్రసాద్, వెంకటేశ్, కార్యదర్శి జ్యోతి, ఎస్ఎంసీ చైర్మన్ స్వరూప, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

ముత్తారం, ఆగస్టు 27: మండల కేంద్రంలోని కాసర్లగడ్డలోని ప్రధాన రస్తా సమీపంలో ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనానికి సంబందించి సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. తనిఖీలో బాగంగా సరైనా పత్రాలు లేని వాహనాలకు జరిమాన విధించారు. ఇక్కడ సిబ్బంది అశోక్ పాల్గొన్నారు.

## జెన్‌కో ద్వారానే ప్లాంటు నిర్మించాలి

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 27: రామగుండంలో ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటును జెన్‌కో ద్వారా చేపట్టాలని రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం టీజీపీఈఏ రామగుండం శాఖ ఎస్ఈ విజేందర్‌ను కోరింది. ఈ మేరకు మంగళవారం ప్లాంటు సెంట్రల్ కార్యాలయంలో ఎస్ఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రామగుండం బీ థర్మల్ కేంద్రం స్థానంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సూపర్ క్రిటికల్ టెక్నాలజీ 800మెగావాట్ల ప్లాంటును వంద శాతం తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలో నిర్మించాలని ఎస్ఈకి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఎలక్ట్రికల్ డీఈ డీ శంకరయ్య, ఓఅండ్ఎం డీఈ కే శ్రీనివాసరావు, సివిల్ ఈఈ సూర్యనారాయణరెడ్డి, టెక్నికల్ డీఈ బాలకృష్ణ, స్టోర్స్ డీఈ కే కృష్ణమూర్తి, ఏఈ రాజశేఖర్, ఏడీఈలు, ఏఈలు ఉన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి

కమాన్‌పూర్, ఆగస్టు 27 : ప్రభుత్వ భూములను పరిరక్షించాలని మంగళవారం కమాన్‌పూర్ తహసీల్దార్ ఆరిఫొద్దీన్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని అన్ని చెరువులు, కుంటలు, ఎస్సారెస్పీ పంట కాలువలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ, వాటిలో నిర్మించిన అక్రమ కట్టడాలపై తక్షణమే చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అన్నారు. రాష్ట్రంలో హైడ్రా తరహాలో తక్షణమే చర్యలు చేపట్టి ప్రభుత్వ భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, ఆ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని నిరుపేదలకు కేటాయించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మీమల్లు, పొన్నం నవీన్‌కుమార్, ఎల్లబోయిన రాంమూర్తి, తోట రాజ్ కుమార్, సాన సురేశ్ తదితరులున్నారు.

## విద్యార్థులకు భోజనం పేట్ల వితరణ

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 27: చిన్నకల్వలకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్ గౌడ్ కూతురు గుర్రం ఐశ్వర్య గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు భోజనం పేట్లను వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 27: ప్రతీ పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగల దృష్ట్యా కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో మంగళవారం పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్‌లోని అన్ని వర్గాల మతపెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీ మాట్లాడారు. మండపాలు ఏర్పాటు చేసుకునే వారు స్థానిక ఠాణాల నుంచి అనుమతి పొందాలన్నారు. సోషల్ మీడియలో అసత్యపు ప్రచారాలు చేసి శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గణేశ్ నవరాత్రోత్సవాలతో పాటు మిలాద్ ఉన్ నబీ పండుగలు ఒకేసారి రావడంతో ఎలాంటి అవాంఛీనయ సంఘటనలు జరుగకుండా పోలీసుల నిబంధనలు పాటించాలన్నారు. ఇక్కడ పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు చేతన, భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏసీపీలు రమేశ్, జీ కృష్ణ, ఆర్ ప్రకాశ్, వెంకటేశ్వర్లు, రవికుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ నరసింహులు, సీసీఎస్‌ఏసీ వెంకటస్వామి, ఏఆర్ఏసీపీ ప్రతాప్, సీఐలు, పీస్ కమిటీ సభ్యులు ఉన్నారు.

## 29 నుంచి ప్రథమ చికిత్సలు నిలిపివేత

పెద్దపల్లి, ఆగస్టు27: ఆర్ఎంపీ, పీఎంపీలపై టీఎస్ఎంసీ దాడులకు నిరసనగా ఈ నెల 29 నుంచి గ్రామాల్లో ప్రథమ చికిత్స సేవలు నిలిపివేస్తున్నట్లు ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు టీ శ్రీనివాసమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో ఏళ్లుగా కొనసాగిస్తున్న వృత్తిని అర్ధంతరంగా మూసివేయమడం అన్యాయమన్నారు. 29న జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించే దాకా నిరసనలు కొనసాగుతాయని తెలిపారు.

## పిట్టల ఎల్లయ్యపల్లెలో వైద్య శిబిరం

ఓదెల, ఆగస్టు 27: నల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిట్టల ఎల్లయ్యపల్లెలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. పలు గ్రామాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నందున కెల్విన్ హాస్పిటల్ సౌజన్యంతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు నల్ల ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి తెలిపారు. ఇక్కడ కెల్విన్ హాస్పిటల్ సిబ్బంది, ఆర్ఎంపీ రాము, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**ఖమ్మంపల్లిలో వైద్య శిబిరం**

ముత్తారం, ఆగస్టు 27: ఖమ్మంపల్లిలో మండల వైద్యాధికారి అమరేందర్ రావు ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. 98 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ అమరేందర్ రావును బీసీ సెల్ మండలాధ్యక్షుడు అల్లం కుమారస్వామి ఆధ్వర్యంలో సన్మానించారు. ఇక్కడ ఎంపీడీవో సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గోమాతకు పూజలు

సుల్తానాబాద్, ఆగస్టు 27 : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలలోని పెరిక గిద్దె ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం వరలక్ష్మీ, కృష్ణాష్టమి, గోమాత పూజలు చేశారు. ధర్మ ప్రచార పరిషత్ కన్వీనర్ మెంగాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. టీటీడీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మన గుడి కార్యక్రమంలో భాగంగా శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల్లో ఆధ్యాత్మి భావాలను పెంపొందిస్తున్నట్లు తెలిపారు. టీటీడీ సమకూర్చిన అమ్మవారి ప్రతిమనును భక్తులకు అందజేశారు. అర్చకుడు కొండపలకల అభిలాష్ తీర్థప్రసాదాలు అందజేశారు. సాదుల సుగుణాకర్, మహిళలు తదితరులున్నారు.

## అధికారులకు సన్మానం

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 27: రామగుండంలోని బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్లు వై అనిత, బీ శైలజలకు ఉద్యోగోన్నతి పొందగా మంగళవారం తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్(1536) ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఈ పీ విజేందర్, డీఈవో బాలకృష్ణన్, 1535 యూనియన్ రాష్ట్ర నాయకులు గుర్రం కుమారస్వామి, అబ్దుల్ తఖీ, రీజినల్ అధ్యక్ష, కార్యదర్శిలు అబ్దుల్ నజ్మీ, ఏ కిరణ్‌కుమార్, ఆఫీస్ బేరర్స్ బీ రాజేందర్, కే వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

కమాన్‌పూర్, ఆగస్టు 27 : మండలంలోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ ఆరిఫొద్దీన్, ఎంపీడీవో లలితకు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం వినతిపత్రాలు సమర్పించారు. గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. వీధి దీపాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలు, వసతులు కల్పించాలన్నారు. ఇక్కడ బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మీమల్లు, నవీన్‌కుమార్, ఎల్లబోయిన రామ్మూర్తి, తోట రాజ్‌కుమార్, సాన సురేశ్ తదితరులున్నారు.

## 2,3 తేదీల్లో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

ధర్మారం,ఆగస్టు27:సెప్టెంబర్ 2,3 తేదీల్లో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో ఛాయాదేవి తెలిపారు. క్రీడల నిర్వహణపై మంగళవారం స్థానిక ఎమ్మార్సీలో వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశమయారు. క్రీడాపోటీలు షెడ్యూల్‌ను వివరించారు. పోటీల్లో పాల్గొనే జట్లు సెప్టెంబర్ 2న ఉదయం 8గంటలకు నంది మేడారం టీజీఆర్ బాలుర విద్యాలయంలో రిపోర్టు చేయాలని సూచించారు. పీఈటీ లు సౌజన్య, పీ మమత,డీ గట్టయ్య,బీ కొమురయ్య, పీ శ్రీధర్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ఆశ కార్యకర్తల ధర్నా

పెద్దపల్లి, ఆగస్టు27: వయోజన బీసీజీ సర్వే చేయాలని సంబంధిత అధికారులు వేధింపులకు గురుచేస్తున్నారని ఆరోపిస్తూ తెలంగాణ ఆశ కార్యకర్తల యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మంగళవారం ధర్నా చేశారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు జీ జ్యోతి మాట్లాడారు. గతంలో నిర్వహించిన సర్వేలకు సంబంధించిన పారితోషికం ఇవ్వలేదని, మళ్లీ ఇప్పుడు సర్వే చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఆశ యూనియన్ నాయకురాళ్లు రమాదేవి, జ్యోతి, రేణుక, స్వరూప, రాజేశ్వరి, కృష్ణవేణి, స్వప్న, లత, సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్ వెంకట్ స్వామి పాల్గొన్నారు.

## చెరువులు, కుంటలను కాపాడాలి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 27: జిల్లాలో హైడ్రా తరహ అథారిటీని ఏర్పాటు చేసి ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలను కాపాడాలని బీజేఈ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టేముక్కుల సురేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సురేశ్‌రెడ్డి బహిరంగ ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఆక్రమణకు గురైన చెరువులు, కుంటలు, స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు ధర్నా

యైటింక్లయిన్‌కాలనీ ఆగస్టు 27 : సింగరేణి కార్మిక సమస్యలపై ఆర్జీ-2 జీఎం కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ డివిజన్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆర్జీ-2 డివిజన్‌లోని వివిధ డిపార్టుమెంట్లపై, గనులపై అధికారులను కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళ వారం వినతి పత్రాలు అందజేశారు. పిట్ సెక్రటరీలు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE



★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగుళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

CHANGE OF NAME

★I, ABDUL SHAMI, R/o. 3-65, Rudraram, Vemulavada, Rajanna Sircilla-505 402, in My Passport No. L4712785, My Father's Name is mentioned as MOHAMMED MAHABOOB ALI which is Changed to MAHABOOB ALI.
NT-334203

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189